# కొత్త గొడుగు

బాబు వరండాలో కూర్చొని లెక్కలు చేసుకుంటున్నాడు. పాప రిబ్బను లేదని గోల పెడుతూంది. పసిపాప గిలక్కాయ కొరకు మారాంలో శ్రుతి హెచ్చించాడు. వంటగదిలో సీతమ్మగారు కూరలు తరుగుతూంది. పనిమనిషి త్వరత్వరగా అంటుగిన్నె తీసికొని దొడ్లోకి వెళ్లిపోయింది. యీ గోలలో యిల్లంతా గందరగోళంగా వుంది. కుటుంబరావుగారు ఎన్నాళ్లనుండో అనుకుంటున్నారు ఎలాగైనా ఒక ఛత్రీ కొనాలని. ఎప్పుడూ ఏదో ఒకటి ఆకస్మిక అవాంతరం వచ్చిపడటం గొడుగుకొరకు అట్టే పెట్టిన డబ్బు స్వాహా అయిపోవటం జరుగుతూండేది.

ఏది ఏమైనా ఆ నెలలో జీతమందగానే గొడుగు కొనుక్కొని... అందులో బుట్టమార్కు గొడుగు... అతను ఎన్నాళ్లనుండో మనసులో మననం చేసుకుంటూ తలచిన బుట్టమార్కు గొడుగు సివా! అంటూ కొనుక్కొని యింట్లో కాలుపెట్టిన కుటుంబరావుగారిని చూస్తూ సీతమ్మగారు నివ్వెరపోయి చూస్తూంది ఛత్రీవంక.

'ఏమేవ్! యీ దినం ఛత్రీ కొన్నాను. బుట్టమార్కు ఛత్రీ యిదిగో' అంటూ సీతమ్మగారి కందించాడు, బాబును ఒక చేత్తో పట్టుకుని. గొడుగువంక ఎగా దిగా చూచారు బాబు, పాప, పసిపాప. వాళ్ళ మారామంతా ఏమయిపోయిందోగానీ 'నేనే ముందు చూస్తానంటే నేనే ముందు' అని పాపా, బాబు సీతమ్మగారి చేతిలోని ఛత్రీ గుంజుకోబోయారు. సీతమ్మగారు యిద్దరికి రాజీకుదిర్చింది.

కునికిపాట్లు పడుతూ, పుస్తకం ముందేసుకొని కూర్చున్న బాబుకు గొడుగు జ్ఞప్తికొచ్చింది. ఎలాగో ఆ తొమ్మిది అయిందనిపించి పక్కపై పరుండి గొడుగును గూర్చి ఆలోచన సాగించాడు సావకాశంగా బాబు. పాప కిదేమి పట్టక వెంటనే నిద్రించింది.

రావిళ్ల కృష్ణారావు

బాబు కారాత్రి ఛస్తే నిద్ర పట్టలేదు.

'గొడుగు. బుట్టమార్కు క్రొత్త గొడుగు. అచ్చం మా మాస్టారుగారి ఛత్రీకిమల్లేనే వుంది. కాకుంటే అది కాస్త పాతది. మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు మాస్టారు తను స్కూలుకు కలిసే వెళ్ళేవారు. మాస్టారు యిల్లుకూడ మా వీధే. ఎర్రని ఎండలో మాస్టారుతో నడుస్తున్నప్పుడు తన తల రోజూ మాడిపోతుండాయె. మాస్టారు ఒక్కనాడైనా 'ఒరేయి బాబూరావు అలా ఎండలో ఎందుకు నడుస్తావ్. యిలా నా ప్రక్కకు రా ఛత్రీ క్రిందికి' అన్నాడా ఆ పాపిష్టి నోటితో. రోజూ కాకిలా యింటికీ స్కూలుకీ పోయాలాయె. కూరగాయలు తెచ్చిపెట్టాలాయె. బజారుకి.....ఎటు పొమ్మంటే అటు చచ్చినట్లు...గుక్క నీళ్లు గ్రుక్కుకుంటు పోవాలాయె. తను ఎంత వుబలాటపడినా ఒక్కసారయినా ఆ ఛత్రీకింద ... కనీసం...అధమం ఒక్కసారి! ముట్టుకునే యోగం పట్టదాయె!

నాన్నగారు ఛత్రీ తెచ్చారు. రేపు రెండుగంటలకు మంత్రిగారొస్తారు హైస్కూల్ శంకుస్థాపనకు. ఎంతమందో వస్తారు కార్లలో, సైకిళ్ళపై, నడకతో.

రేపు మధ్యాహ్నం బాలభట విన్యాసం. తను కూడ కాకీ ఆఫ్ షర్ట్, కాకీ నిక్కర్, మెడలో దస్తీ రంగురంగులది కట్టుకుని స్మార్ట్ గా నీట్ గా గొడుగేసుకుని ఎండలో తలమాడి వగర్చనవసరం లేకుండా వెళితే ఎంత బాగుంటుంది. ఎలాగైనా రేపు క్రొత్త గొడుగు స్కూలుకు తీసుకెళ్లాలి. తన స్నేహితులకందరికీ చూపాలి! వాళ్లంతా తనని ట్రూప్ లీడర్ కంటె గౌరవంగా పలకరిస్తారు!' బాబు మెదడులోనికి యిత్యాది ఆలోచనలు వచ్చాయి. వెంటనే,...

'అమ్మో నాన్నగారు ఛత్రీ యిస్తారూ? యివ్వరు. పైగా యీ రోజే కొన్నారాయె క్రొత్తగొడుగు. తను నాన్న నెలాగూ అడగలేడు. ఎటూ పోయినా యిక అమ్మే!

### ఉత్పల సత్యనారాయణాచార్య

కుమ్మరొకడు సంతలోన
కుండలను జాడీలను
చట్లులను మూకుడులను
చుట్టు పేర్చి అమ్ముచుండె

అందులోని జాడి యొకటి
అనిన దిట్లు చట్టితోడ
"చట్టీ! నిను చూడ నాకు
జాలి పుట్టుచున్నదమ్మ!

ఎన్నడైన జనులు నిన్ను
మన్ననగా చూచినారె?
ధనికులిండ్ల నొక్కపూట
మనెడి భాగ్యమున్న నీకు?

నిను చౌకగ పేదవారు
కాని ఎంతయు కరుణలేక
మండుపొయ్యిమీద పెట్టి
మసిచేతురు నీ రూపము

ధనికులైన జనులు నన్ను
కాని ఘనముగ చూచుచుంద్రు
విలువ గలుగు సరకు పోసి
నిలువయుంచుకొందు రెపుడు

తడవ తడవ నన్ను తుడిచి
మడిగుడ్డలు కట్టబెట్ట
మేలిముసుగు కన్నెవోలె
మిసమిసమని మెఱయుచుందు

చూడు చట్టి! నే నెంతటి
సొగసు గలిగియున్నానో!"

జాడి యనిన మాటలు విని
చట్టి యిట్లు బదులు చెప్పె
"నిను చేసిన మట్టితోనె
నన్నుకూడ చేసినారు

మన మిరువుర మొక్కగుంట
మట్టిలోన పుట్టినాము
ఒక కుమ్మరి నిన్ను నన్ను
ఒనరించెను పొనరించెను

ఇరువుర మొక సారెమీద
తిరిగినాము పెరిగినాము
ఒక ఆవములోన కాలి
ఉన్నా మిపు డొక్కచోట

ఏ వేళకు మన మిరువుర
మేమాదుమొ ఎఱుగలేము
పగిలినంత నిన్ను నన్ను
పాఱవేతు రింటనుండి

నీకు నాకు రూపమందె
ఈ కొంచెము భేదముండె
మట్టిలోన పుట్టి మరల
మట్టిలోని కేగునట్టి

మన కెందుకు లేనిపోని
ఘనత-దురభిమాన చరిత!"

చట్టి యిట్లు చెప్పినంత
జాడి యంతో చింతించెను
కావున, ఓ చిన్నవాడ!
గర్వింపకు నీవు కూడ.

## ★ కొత్తగొడుగు ★

సీతామహాలక్ష్మి! నాలుగుసార్లు దగ్గి ఒక్కరాగం ఏదో స్థాయిలో హుంహూఁ! ఊఁ!'తో ఆరంభిస్తే ...ఆరంభిస్తే! అమ్మ గొడుగు యిప్పిస్తుంది. నాన్న సణుగుతూ సణుగుతూ 'తీసికెళ్ళవోయ్! వెధవ గారమూ నీవూ! దీనితో మరీ చచ్చే రోజొచ్చింది. నిన్న కొన్నానో లేదో......' అంటాడు.

మర్నాడు మధ్యాహ్నం బాబు పాదిక పారింది. మాస్టారు చూస్తే ఏమనుకుంటారో నని కాస్తాముందుగానే స్కూలువైపు పరుగుతీశాడు కొత్తగొడుగేసుకుని బాబు.

మరో పది నిమిషములకు శంకుస్థాపన:

'ఎంతమంది ఫోటోగ్రాఫర్లు. ఎంతమంది రిక్షావాళ్లు. ఎన్ని కార్లు. ఎంతజనం! యింతమందిలో తను బాలభటవిన్యాసంలో పాల్గొంటాడు. బ్యాండ్ మ్రోగుతూంది. ఫోటోగ్రాఫర్లు కెమెరాలను క్లిక్కు క్లిక్కు మనిపిస్తారు. ఓహో ఎంత దర్జా! బాబు హృదయం ఆనందాతిరేకంతో నిండిపోయింది.

....సమయం సమీపించింది.

మంత్రిగారు దయ చేశారు.

స్కౌట్ మాస్టర్ విజిల్ మోగించాడు.

బాబు లైన్లకు ఉరికి నిలబడ్డాడు చేతిలో గొడుగు.

బుట్టమార్కు క్రొత్త గొడుగు.

బాబు నొక విషమసమస్య ఎదురొక్కంది. గొడుగు నెక్కడ పెట్టాలి! తడబడుతూ అటూయిటూ పురుకులు పరుగులమీదుంది వ్యవహారం. స్కౌట్ మాస్టారు ఆలస్యమైతే కోపగిస్తారు? బాబుకు చిరుచెమటలు పోయసాగినై!!

వలయాకారంలో చుట్టేసిన జనసమూహంలోనుండి బాబుకు దగ్గరగా నున్న ఒక రిక్షావాలా 'యిలా తే బాబు. నేను పట్టుకుంటాను.' అన్నాడు. బాబు పేరెట్టి పిలవగానే తొందరలోనున్న బాబు (అంత

తొందరలో ఎవరైనా అంతకంటె హెచ్చు చేయలేరు లెండి!) విన్యాసానికి ఆలస్యమవుతుందని, యింతవరకు చీకాకు పరచిన ఆ ఛత్రీని వెంటనే యిచ్చేశాడు అతనవరో తన నెరిగినవాడే ననుకుని!

ఆ తొందరలో ఆ ఛత్రీ 'ఎవరికివ్వాలి!' అనే ఆలోచనే రాకుండా చేసింది స్టాట్‌మాస్టర్ హడల్! బాబును.

కెమెరాలు క్లిక్ క్లిక్ మని అంటూనే వున్నాయి.

ఖాలభటవిన్యాసంజరిగిపోయింది.

శంకుస్థాపన పూర్తయింది. ఉపన్యాసంకూడ అయింది.

సభ ముగిసింది.

బాబు పరుగెత్తాడు బుట్టమార్కు క్రొత్తగొడుగు కొరకా జనసందోహంవైపు!

కానీ! అదెక్కడుంది??

విచారవదనంతో యిల్లు చేరాడు బాబు!!

బాబుకు భూమ్మీద కాళ్లు ఆనటం లేదు!!

'నాన్న నిన్ననే కొన్నాడు. బుట్టమార్కు కొత్తగొడుగు. ఆ బుట్ట ఎంత అందంగా వుందని!

తన్నాడే ఆకర్షించిందనలు. అది కాక మరేదయినాకొంటే...ఏమో! ఎలా వుండేదో. ఏది ఏమయినా 'నాన్న' యివ్వాళ్ల ఎలాగ వీపు హూనం చేస్తాడు. అదేమిఖర్మం! ఆయనది మహాపిచ్చికోపం! వళ్లే హూనం చేస్తాడు.' బాబు గుండె నీరయింది.

'నాన్న వచ్చే టైం అయింది. మెల్లమెల్లగా...అడుగులో అడుగు వేసుకుంటూ వంటగదిలో నున్న సీతమ్మగారి వళ్లోవాలి భోరుమని ఏడ్చేశాడు సంగతంతా వివరించి! జాలిగుండెగల సీతమ్మగారు బాబు పరిస్థితి చూచి ఓదార్చింది. సరిగ్గా అయిదుగంటలకల్లా వచ్చే నాన్న

---

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల,
మదరాసు-1

---


ఇప్పుడు మీరుమీ చర్మమును పరిమళముతో
సుందరవిధమున ఆరోగ్యముగానుంచు
కొనవచ్చును—




ప్రతి శనివారమున్న రాత్రి 8½ గంటలకు రేడియో సిలోన్ హిందీ సర్వీసునందు — ఇరాస్మిక్ వారి 'హజార్ రుపయె' ప్రోగ్రామ్‌ను వినుడు.

ఇరాస్మిక్ కంపెని, లిమిటెడ్: లండన్‌వారి తరపున భారతదేశంలో తయారుచేయబడినది BZ. 8-50 TL

# క్రొత్తగొడుగు

గారు ఆ వేళ పదిగంటలకుగాని యింటికిరాలేదు. యింట్లోకి వస్తూనే గొడుగు...అదే బుట్ట మార్కు క్రొత్తగొడుగు తీసికొని 'సీతా' అని పిలిచేడు. భర్తచేతిలోని గొడుగు చూసి నివ్వెరపోయింది సీత, సంగతి ఏమిటని అడగకవుంటుందా? అడిగింది. 'తాను సినిమాకు పోయావని సినిమాహాలు వెలుపల ఒకని రిక్షాలో ఆ గొడుగుందనీ, సంగతిని గ్రహించిన తాను అదే రిక్షాను పోలీస్టేషన్‌కు బాడుగకు కట్టించావని స్టేషన్లో రెండు తన్నించగా గొడుగు యిచ్చివేశాడని' నిమిషంలో తేల్చేశాడు రాజుగారు. మహాసాధ్వి సీతమ్మగారు సంగతంతా విని నివ్వెరపోయింది.

చిక్కి చిక్కి అంటూ ఉదయాన్నే లేచినబాబు వరండాలో చిలక్కొయ్యకు తగిలించిన బుట్ట మార్కు క్రొత్తగొడుగు చూచి సంభ్రమాశ్చర్యములతో వంటగదిలోని సీతమ్మగారి దగ్గరికిపోయాడు.


ఆనాటినుండి బాబు గొడుగు... అదే క్రొత్తగొడుగు పేరెత్తలేదు

★

నాణ్యమైన సిల్కు పంచెలు
మరియు అంగవస్త్రములు!

**అసలైన సిల్కు, మెత్తని నేత**

— అవి బిన్నీవారిచే
తయారుచేయబడినవి



వీనిలో పిండి లేక జిగురు లేదు
— ఉతికితే పల్చగా అవవు

ఈ అసలైన సిల్కు పంచెల మరియు అంగవస్త్రముల నాణ్యము మరియు మెత్తని నేతలను పట్టుకుని చూడండి! అవి బిన్నీవారిచే తయారుచేయబడినవి మరియు ఈ కంపెనీ పేరు వుండి మీరు ఆశించే మేలు రకమువి దొరకుతాయి.

వీనిని వివాహములలో కానుకలుగా యివ్వండి — లేక మీరు కట్టుకొనుటకే కొనుక్కోండి. వాటి ధరలలో అంతకన్న మంచివి మీరు కొనలేరు. మీ బిన్నీ డీలరు దగ్గర వానిని నేడే చూడండి.

బంగారు రంగులో వేయబడిన అద్భుతమైన అంచులను గమనించండి. అవి వెడల్పు తక్కువగా క్రొత్త డిజైనులో ఉన్నాయి

బెంగుళూరు వులెన్, కాటన్ & సిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్
ఏజెంట్స్, సెక్రటరీస్ అండ్ ట్రెజరర్స్:
బిన్నీ అండ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్